# వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి



**వరంగల్ ఏప్రిల్12(నిఘా న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడిరచింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్‌ను –మిగతా 2వ పేజీలో


# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 13 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 08, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

ఆప్ మంత్రి ఆతిశీ ఆందోళన 02



# ఓటేసిన వారిని... కాటేసే రకం జగన్

## రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట

### వైకాపాలో నష్టపోయింది ఎక్కువగా ఎస్సీలే

### కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు

**బాపట్ల ఏప్రిల్ 12(నిఘా):** రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం మూడు రాజధానులు కడతారా అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే –మిగతా 2వ పేజీలో

# విశ్వాసాలను... రెచ్చగొట్టొద్దు

## ఎవరు ఏం తిన్నా సమస్య కాదు, కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని వ్యతిరేకిస్తాను : మోడీ



రామ మందిరం మాకు ఎన్నికల అంశం కానే కాదు

### ఉగ్రవాదం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు లేకుండా ఎన్నికలు

### అందరికీ సమానంగా రాజ్యాంగ హక్కులు కల్పించడమే లక్ష్యం

### త్వరలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా

### 60 ఏళ్లుగా కాశ్మీర్‌ను పీడిస్తున్న సమస్య

### బుజ్జగింపు రాజకీయాల్లో కాంగ్రెస్ కూటమి

### కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** త్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచు కోవచ్చని వెల్లడిరచారు. నన్ను నమ్మం డి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను అని వెల్లడిరచారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ –మిగతా 2వ పేజీలో





# జగన్‌కు నేను చెల్లెను కాదు

## ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ బంధం తెగి పోయింది

### కడపలో షర్మిల పర్యటనను అడ్డుకున్న వైసిపి




**కడప ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. కడప లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగడంతో ఆ నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టిసారించారు. కడప లోక్ సభ నియోజకవర్గంలో పర్యటిస్తూ జనంలోకి వెళుతున్నారు. అధికార వైసీపీ నేతలకు షర్మిల పర్యటన మింగుడు పడడం లేదు. షర్మిల శుక్రవారం నాడు లింగాల మండలానికి రాగానే అడ్డుకునే ప్రయత్నం –మిగతా 2వ పేజీలో

# ఎపిలో ఇంటర్ ఫలితాలు విడుదల

### ఫస్టియర్‌లో 67 శాతం

### సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత




**అమరావతి ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ –మిగతా 2వ పేజీలో

# బాబుకు ఓటేస్తే... పథకాలన్నీ ఆగిపోతాయి

## లంచాలు వివక్ష లేకుండా సంక్షేమం అందించాను

### 130 సార్లు బటన్ నొక్కి పేదలకు డబ్బులు పంచాను

### గుంటూరు ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్


**గుంటూరు ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని –మిగతా 2వ పేజీలో



# లోకేష్ ఫోన్ ట్యాపింగ్

## విపక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు

### టిడిపి ఆందోళన.. ఇసికి ఫిర్యాదు చేసిన నేతలు



**అమరావతి ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ అంశం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు రేపుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని టిడిపి ఆరోపిస్తోంది. దాంతో సీఎం జగన్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో –మిగతా 2వ పేజీలో

# సిబిఐ కస్టడీకి కవిత

### మూడురోజులు అనుమతించిన రౌజ్ అవెన్యూ కోర్టు



న్యూఢిల్లీ ఏప్రిల్12 (నిఘా న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు నిచ్చింది. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరగా.. కేవలం మూడు రోజుల కస్టడీకి మాత్రమే కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో కవితను రౌజ్ అవెన్యూ కోర్టు నుంచి సీబీఐ ప్రధాన కార్యాలయానికి అధికారులు తరలించనున్నారు. శుక్రవారం నుంచే మూడు రోజుల పాటు కవితను సీబీఐ విచారించనుంది. లిక్కర్ కేసులో కవిత –మిగతా 2వ పేజీలో



# పిల్లులను, కుక్కలను... నేను చంపను

## సింహం బయటకు వస్తే పిస్టోల్‌తో సిద్ధంగా ఉన్నాను

### కెసిఆర్‌పై రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదు

### 'చంపితే సింహాన్ని చంపుతానన్న ముఖ్యమంత్రి

### రజత్ శర్మ ఆప్ కీ అదాలత్‌లో రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో పలు –మిగతా 2వ పేజీలో

# మంత్రుల ఫోన్లను... టాపింగ్ చేయిస్తున్న రేవంత్

### ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని నిజాయితీగా విచారించే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు

### ఉద్యోగాలు ఇచ్చే ఫార్మసిటీని తెస్తే నడపడానికి తెలివి లేని సన్నాసులు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్12(నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులు ఫోన్లను టాపింగ్ చేస్తున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం రాత్రి ఓ టీవీ ఛానల్ నిర్వహించిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన –మిగతా 2వ పేజీలో

# తరుగు పేరుతో మోసం చేయొద్దు

## ధాన్యం కొనుగోళ్లను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలి

### రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం

### సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి

### సింగూరు జలాలను వినియోగించు కోవాలి

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్): రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి –మిగతా 2వ పేజీలో

# తరుగు పేరుతో మోసం చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సవిరీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కల్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు.

తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.



## సిబిఐ కస్టడీకి కవిత

(మొదటిపేజీ తరువాయి)

పాత్ర, వంద కోట్ల ముడుపుల వ్యవహారం, సౌత్ గ్రూప్, భూముల వ్యవహారంపై కవితను సీబీఐ విచారణ చేయనుంది. మరోవైపు ఈ కేసులో మాజీ ఆడిటర్ బుచ్చిబాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా, ఆయన వాట్సప్‌లో చేసిన డేటాకు అనుగుణంగా కవిత విచారణ సాగబోతోంది. ఈ కేసులో అప్రూవల్‌గా మారిన అనేక మంది ఇచ్చిన ఆధారాల ద్వారానే విచారణ కొనసాగనుంది. ఇటీవల పది రోజుల పాటు ఈడీ కస్టడీలోకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు పలు అంశాలపై కవితను సీబీఐ విచారించనుంది. ఈ కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేయనుంది. కస్టడీ అనంతరం కోర్టు ముందు సీబీఐ ఏయే అంశాలను ప్రస్తావిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

**ఆప్ మంత్రి ఆతిశీ ఆందోళన**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ఆప్ నేతలు మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు భాజపా యత్నిస్తోందని వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని దిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. ఎందుకంటే దిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరు కావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి (పీఎస్)ని పదవి నుంచి తొలగించారని ఆమె వీరీడియాతో మాట్లాడారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. 'ఆ పార్టీ ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతుంది అని ఎద్దేవా చేసింది. ఇదిలా ఉంటే మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా, సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది.

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి

(మొదటిపేజీ తరువాయి)

నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.

## ఓటేసిన వారిని... కాటేసే రకం జగన్



(మొదటిపేజీ తరువాయి)

కాటేసే రకం, జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు దయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. వీరీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## జగన్‌కు నేను చెల్లెను కాదు



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. షర్మిల పర్యటనను అడ్డుకోవాలని చూశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. అల్లరి చేసే వాళ్లు పులివెందుల రండి. పూల అంగళ్ల వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం అని షర్మిల సవాల్ చేశారు. వైసీపీ శ్రేణుల తీరును షర్మిల తప్పుపట్టారు. 'అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన అవినాష్ రెడ్డికి ఓటమి భయం ఉంది. తన పర్యటనకు అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను తీసివేస్తున్నారు. ఒకప్పుడు జగన్‌కి చెల్లెను కాను బిడ్డను. సీఎం అయిన తర్వాత ఆ బంధం తెగింది. బాబాయిని చంపిన వాళ్ళను పక్కన పెట్టుకున్నారు. మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు అని' షర్మిల మండిపడ్డారు. అవినాష్ రెడ్డి అంటే ఇదివరకు కోపం లేదు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబిఐ హంతకుడని తేల్చింది. ఆధారాలు బయట పెట్టింది. హత్యకు పెద్ద ఎత్తున లావాదేవీలు నడిచాయి. అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారు. హంతకులకు జగన్ అండగా నిలబడ్డారు. అందుకే కడప ఎంపీగా బరిలోకి దిగా. న్యాయం, ధర్మం ఒక వైపు, అన్యాయం, హంతకులు మరో వైపు ఉన్నారని షర్మిల స్పష్టం చేశారు.

# విశ్వాసాలను... రెచ్చగొట్టొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పర్యటనకు వెళ్లిన ప్రధాని, ఉదంపుర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు. దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తక పోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడిరది. అవినీతి నిర్మూలన జరిగింది' అని మోదీ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేత మైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుందని అన్నారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన వేళ ప్రధాని మోదీ కూడా తీవ్రంగా స్పందించారు. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు. తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతన వాదని', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను



వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆట పట్టిస్తారని విమర్శించారు. అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరు కావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలను కుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెద్దపెద్ద బంగ్లాల్లో ఉంటారు. కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయానికి కొచ్చేసరికి వెనుదిరిగారని దుయ్యబట్టారు. బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా నిలిచిందని ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ఇండియా కూటమి నేతలు మాంసాహారం తీసుకుంటారు. ఇండియా కూటమి భారత సంస్కృతి విస్మరించిన బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోంది. కూటమి నేతలకు ప్రజల మనోభావాలతో పని లేదు. విలువలు పట్టించుకోరు. విభజన రాజకీయాలకు పాల్పడతారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ప్రతిపక్షాలు దూరంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు ప్రాణ ప్రతిష్ఠను ఎన్నికల కార్యక్రమంగా అభివర్ణించారు. అయితే రామమందిర పోరాట ఉద్యమం 500 ఏళ్లకుపైనే నడిచిందని ఆ పార్టీకి తెలియదా. తమ బుజ్జగింపు రాజకీయాలను కొనసాగించే క్రమంలో ఇండియా కూటమి నేతలు పెద్ద బంగ్లాలలో నివసించారు. కానీ రామ్‌లల్లాను డేరాకి పరిమితం చేశారు. బీజేపీ రాముడికి ప్రపంచమే అబ్బురపడే గుడిని నిర్మించింది.

# మంత్రుల ఫోన్లను... ట్యాపింగ్ చేయిస్తున్న రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

పలు ఆసక్తికర అంశాలను వెల్లడించారు. ఫోన్ ట్రైపింగ్ అంశాన్ని నిజాయితీగా విచారించే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఆయన ఆరోపించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై తాను లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని,అటువైపు నుండి రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రతిరోజు సీరియల్ లాగా లీకు లిస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు. ఎందుకంటే రాముడు అందరివాడు బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు పిరమైన ప్రధాని అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..మన ఐదు మండలాలను గుంజుకున్నందుకా..భద్రాద్రి రాముని పట్టించకోనందుకా..కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనుందుకా..? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వనందుకా ఐటీఐఆర్ రద్దు చేసినందుకా నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకా..? ఎందుకు ఓటు వేయాలి. ఈ పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే వారి నిజస్వరూపం బయటపెట్టాలి. మనం యాదాద్రిని ఎంతో అద్భుతంగా నిర్మించాం. కానీ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలి. మోదీ దేవుడని బండి సంజయ్ అంటడు. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడా..? మోదీ వల్లే దేశానికి భద్రత అంటడు బండి సంజయ్. ఎవరున్న ఈ దేశానికి ఇబ్బంది లేదు. కేంద్రంలో మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. మీ ఆశీర్వాదంతో 12 సీట్లు ఇస్తే మనమే చక్రం తిప్పే పరిస్థితి రావొచ్చు. మన గొంతు వినబడాలంటే పార్లమెంట్‌లో మనోడు ఉండాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్ వీరుడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మైక్ పట్టుకుంటే ఆయనకు పూనకం వచ్చి.. ఏది పడితే అది మాట్లాడుతాడు అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. అనుమతులు కూడా తెచ్చాం. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ మల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# లోకేష్ ఫోన్ ట్యాపింగ్



(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఫోన్లను అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ ముఖ్య నేత నారా లోకేష్ ఐ ఫోన్ వాడుతుంటారు. ఆయన మొబైల్ ట్యాపింగ్ అయినట్టు అలర్ట్ మెసేజ్ వచ్చింది. ట్యాపింగ్ అంశాన్ని యాపిల్ సంస్థ సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టారు. తన మొబైల్ ట్యాపింగ్ అయ్యిందని లోకేశ్ స్పష్టం చేశారు. విపక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు మాజీమంత్రి దేవినేని ఉమ. సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ 175 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష నేతల మొబైల్స్ ట్యాప్ చేస్తున్నారని వివరించారు. సీఎం జగన్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని దేవినేని ఉమ అన్నారు. డీజీపీ నిర్దేశరలో ట్యాపింగ్ జరుగుతుందని అడిషనల్ డీజీ, డీఎస్పీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఉమ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాపింగ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేత కనకమేడల రవీంద్ర ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేసిన దోపిడీపై సీఎం జగన్‌కు భయం పట్టుకుందని దేవినేని ఉమ ఆరోపించారు. అందుకోసమే ప్రజల వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, సీఎంవో అదనపు కార్యదర్శి ధనుంజయ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు స్పందించారు. ఒంగోలులో టీడీపీ నేతలపై దాడి అంశాలపై అదనపు సీఈఓ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వర్ల రామయ్య ఫైర్ అయ్యారు. పోలీసులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మార్పు రావడం లేదన్నారు. పోలీసులు మాన్యువల్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేకు పోలీసులు సెల్యూట్ చేయడం ప్రోటోకాల్ అవుతుంది కానీ ఎమ్మెల్యే కుమారుడు, భార్య, కుటుంబ సభ్యులకు సెల్యూట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కుమారుడి కారు డోరు సీఐ భక్తవత్సల్య రెడ్డి తీయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి అధికారుల వల్లే పోలీసు వ్యవస్థ భ్రష్టుపడుతోందని సీఐ భక్తవత్సల్య రెడ్డిపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల విధులకు ఆయన అర్హుడు కాదు. జైలులో ఉన్నవారిపై కేసులు పెట్టారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై అదనపు సీఈఓకు ఫిర్యాదు చేశాం. పోలీసులపై ఫిర్యాదు చేద్దామంటే డీజీపీ అపాయింట్మెంట్ దొరకడం లేదు. ఆయన సీఎంకు జవాబుదారీ కాదు. రాష్ట్ర ప్రజలందరికి జవాబుదారీ. పులివెందుల నుండి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న బీటెక్ రవికి గన్ మెన్ లు ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ఆయన ప్రాణాలకు ముప్పు లేదని ఎస్పీ రిపోర్ట్ ఇచ్చారు. కానీ 38 కేసులు ఉన్న జగన్ పై పోటీ చేస్తున్న బీటెక్ రవికి భద్రత కల్పించకపోవడం ఎంత వరకు కరెక్ట్ అని వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ లీడర్ దేవినేని ఉమా మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. బందరులో పేర్ని నాని, కిట్టు విధ్వంసంపై సరైన కేసులు నమోదు చేసి ఉంటే ఒంగోలులో ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. సెర్ప్ సీఈఓగా మురళీధర్ రెడ్డి అనర్హుడని ఫైర్ అయ్యారు. లోకేశ్ ఐ ఫోన్ ట్యాపింగ్ కు గురయిందన్నారు. డీజీపీ ,ఇంటెలిజెన్స్ డీజీ అధికారాన్ని దుర్వినియోగపరిచి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు.

## ఎపిలో ఇంటర్ ఫలితాల విడుదల

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా సప్లిమెంటరీలో పాస్ అయ్యారా వంటివి మార్కుల జాబితాలో ఏవిరీ వివరాలు ఉండవని, విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడిరచారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు.

## బాబుకు ఓటేస్తే... పథకాలన్నీ ఆగిపోతాయి



(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వీరీ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహాజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తానన్నాడు.. చేశాడా ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు చేశాడా మళ్లీ అదే ముగ్గురు కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వీరీరు నా స్టార్ క్యాంపెయినర్లు వీరీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ వీరీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

## పిల్లులను కుక్కలను... నేను చంపను



(మొదటిపేజీ తరువాయి)

విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా సమాధానం ఇచ్చారు.

# బిసిలే తెలుగుదేశం పార్టీకి పునాదులు

### జయహెూ బిసి సభలో పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** పాకాల మండలం పదిపుట్లబైలు, మద్దినాయనపల్లి పంచాయతీలలో జయహెూ బీసీ కార్యక్రమం శుక్రవారం చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి,టీడీపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భగా మాట్లాడుతూ బిసిలు వేసిన పునాదులుపై నిలబడ్డ పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జనసేన,బిజెపి నాయకులు హాజరయ్యారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బిసిలకు పెద్దపీట వేశారని తర్వాత చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ 13 కార్పోరేషన్స్ ద్వారా 50 నుంచి 150 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే అధికార పార్టీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో మహిళలు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువచ్చారని, అలాగే దామల చెరువులో కూడా మహిళల కోసం పులివర్తి నాని గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తారన్నారు. నేంద్రగుంట, పెనుమూరు డబుల్ రోడ్డు, దామలచెరువు రోడ్డు మరమ్మతులు, మ్యాంగో నగర్‌లో రైతుల విశ్రాంతి కోసం నివాస సముదాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆసుపత్రి నిర్మించారు, అయితే వైద్యులు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకాల రైల్వే జంక్షన్ అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. అభివృద్ధి పరిస్తే పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎమ్మెల్యేకి నాలుగు పదవులు ఉంటే, వేల కోట్లు అక్రమ సంపద కూడబెట్టుకున్నారని ఆరోపించారు. ఈసారి ఓటుకు 5 నుంచి 10 వేల రూపాయలు ఇస్తారన్నారని పేర్కొన్నారు. ఓటుకు డబ్బులు ఇస్తే చాలనుకుంటున్న ఎమ్మెల్యేకు ఈసారి ఖచ్చితంగా ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు. ఈ సారి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.





బండ్లగూడ మాజీ వార్డ్ నెంబర్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత ముదిరాజ్, ఆర్‌జీకె కాలనీ ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఈగ రాజు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఆర్‌జికే ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు, గోయింగ్ సింగ్, దప్పు రమేష్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

**– కీసర, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):**




అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్‌కి చెందిన మల్లికార్జున గుప్త ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– సైనిక్ పురి ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):**

## ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో... 407 పోలింగ్ కేంద్రాలు

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఉప్పల్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సమయం 31రోజులే ఉండడంతో అధికారులు పనులను వేగవంతం చేస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా 508 కంట్రోల్ యూనిట్లు, 508 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీప్యాట్లను ఆన్ లైన్ ద్వారా కేటాయించినట్లుగా వెల్లడించారు. ఎలాంటి తప్పులు జరగకుండా అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి పార్టీ వారు పాటించాలని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసీ సూచించిన విధంగానే నడుచుకోవాలని కోరారు.

## బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా అరుణ్ కుమార్



**వలిగొండ, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** బిజేపీ యువమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులుగా దంతూరి అరుణ్ కుమార్ ను నియమిస్తూ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వలిగొండ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా నియామకం చేసినందుకు నేను నా వంతు బాధ్యతగా భారతీయ జనతాపార్టీ అభివృద్ధికి పాటు పోరాడుతానని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భాజాపా పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆయన అన్నారు.

## ఈటలను గెలిపిస్తామని ఉప్పల్ నేతల భరోసా



**ఉప్పల్, ఏప్రిల్ 12( నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా ఉప్పల్ నేతలు శుక్రవారం కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం చర్చించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజవర్గంలో పార్టీ పటిష్టం చేయాలని ప్రజలందరిని ఏకతాటి పై తీసుకు రావాలని, మోదీని మరోసారి ప్రధాని ని చేయాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ అత్యధిక మెజారిటీ తో గెలిచి మోడీకి బహుమతిగా ఇవ్వాలని సూచించారు.

ఈ సందర్బంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తప్పకుండా పార్టీ పటిష్టత కోసం పని చేస్తామని మల్కాజ్గిరి పార్లమెంట్ సీటు గెలుపు కోసం కృషి చేస్తామని నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ లో పటిష్టం చేస్తూ ప్రతి గడప గడపకి మోదీ పథకాలు, ఈటల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్‌లో గెలుపు దిశగా పనిచేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎనుముల మహేష్ కుమార్, ప్రవేశ కుమార్, భరద్వాజ్, మర్రి మోహన్ రెడ్డి, మార్నేని ఫణీందర్, వినోద్ కుమార్, బెక్కరి రవీందర్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, ఏనుగు సీతారాం రెడ్డి, చంద్రమౌళి, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ యాదవ్, దోడి యాదగిరి, రాజేశ్వర్, జంగా బాలరాజ్, నరేష్ ముదిరాజ్, బొజ్జ పవన్, ఇళీటం నర్సింహా రెడ్డి, హరి నాయక్, గట్టు మహేష్, మురళి, జంగిడి శ్రీను, కిరణ్ కుమార్, సాయి కృష్ణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్



**చిలుకానగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో ఉప్పల్ ఆడియో సమాజ్ తపస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవా భావంతో పని చేస్తున్నారని వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉప్పల్ తపస్య ఫౌండేషన్ సభ్యులు ఆచార్య వేద సింధు, బొల్ల విజయ్ కుమార్ బ్రిజానంద్ రెడ్డి గంగాధర్ ,మహాజన్ ,సత్య కళ లక్ష్మణ్ పండిత్ విజయ్ కుమార్ ఎస్ ప్రకాష్, గోపి సత్యనారాయణ,మూర్తి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, బిఆర్ఎస్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ ఆకుల మహేందర్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, నిరంజన్ రామాంజనేయులు, కిషోర్, శ్యామ్ బాలు, చిన్న పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామనవమిని పురస్కరించుకొని గోల్నాక వెజిటేబుల్ మార్కెట్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అందంగా ముస్తాబవుతుంది. సీతారాముల కళ్యాణం సందర్భంగా దేవాలయానికి నిర్వాహకులు రంగులు సున్నాలు వేయిస్తున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అంతటి శ్యామ్, కోశాధికారి లక్ష్మణ్, అనిల్, శేఖర్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి.

**– నల్లకుంట, ఏప్రిల్ 12(నిఘా న్యూస్)**



చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్ర మహేశ్వరం నియోజకవర్గంలోకి ప్రవేశించగా నాగారం గ్రామంలో ఎంపీపీ కుండె వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, కదారి జంగయ్య యాదవ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

**– బాలాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):**

# నాయక పోడు కులాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చయ్య



**డోర్నకల్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి నాయకపోడు కులం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలని ఆదివాసి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు విజ్ఞప్తి చేశారు. నేటికీ సరియైన ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత నెలలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఓ గ్రామంలో షార్ట్ సర్కిల్ తో ఇల్లు దగ్గిరమైన సంఘటన జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. పూర్తిస్థాయిలో రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య. ఈ సందర్భంగా మండలంలోని బూరుగుపాడు గ్రామంలో రాష్ట్ర అధ్యక్షుడు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బ శ్రీను, బూరుపాడు గ్రామంలో సందర్శించి ఆదివాసీ నాయకపోడు గిరిజనులు జీవనంపై స్పందిస్తూ రిజర్వేషన్ లో పూర్తిగా ఆర్థికంగా వెనుకబడిన దూరంలో ఉన్నారని అన్నారు.నాయక పోడు జీవనం మెరుగు పడడానికి ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని విద్యా ఉపాధి నాయకపోడులు పూర్తిగా వెనుకబడి పోయారని ప్రభుత్వం స్పందించి సహాయ సహకారాలు అందించాలని బుచ్చయ్య కోరారు. ఈ కార్యక్రమంలో దబ్బా వెంకన్న చిర్ర వీరభద్రం చిర్ర శీను దబ్బా ముత్యాలరావు దబ్బా సాయికుమార్ ఇటుక పద్మ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య నేత



**బాలాపూర్, ఏప్రిల్ 12, (నిఘా న్యూస్):** మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా రెడ్డిని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో మీర్పేట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల మీర్పేట కార్పొరేషన్ సంఘంఎన్నికలలో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టిన మంచన ప్రేమ్ కుమార్ గుప్తా వారి కమిటీని ఎమ్మెల్యే సబిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంఘాలను పటిష్టపరుస్తూ పేద ఆర్యవైశ్య కుటుంబాల ఆర్థిక పరిపుష్టికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు పచ్చిపులుసు రామచంద్ర మూర్తి గుప్త, జనరల్ సెక్రటరీ ఇరువెంటి సురేష్ గుప్త, కోశాధికారి శ్రీ గందే వెంకటేశ్వర్లు గుప్తా ఆర్యవైశ్య బంధు మిత్రులు పాల్గొన్నారు.

# గల్లీలో ఎవరున్నా... ఢిల్లీలో మోడీయే ఉండాలి

### గుండ్ల పోచంపల్లి లో బిజెపి ఇంటింటి ప్రచారం



**మేడ్చల్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం బిజెపిబి నాయకులు ప్రతి గడప గడపకు వెళ్లి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఎక్కడికి వెళ్లినా ఏ ఇంటికి వెళ్లిన మోడీకే ఓటేస్తాము కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఉండాలి గల్లీలో ఎవరున్నా సరే కానీ ఢిల్లీలో మాత్రం మోడీయే ఉండాలని చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి కౌన్సిలర్లు అమరం సరస్వతి (సెన్సార్ బోర్డ్ మెంబర్) సముద్రాల హంస రాణి ,దొడ్ల మల్లికార్జున్, సీనియర్ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్, మండల రవీందర్ గౌడ్, సార కిషన్, బండారి సురేందర్, బట్టి కాడి నవనీత సుంకు నవీన్ బట్టి కాడి విక్రమ్, పిడుగుల నాగరాజు, బండారి నరేష్, ఉద్దేమర్రి అరుణ్, చెంచల సురేష్, సార కృష్ణ ,తప్పటి హనుమంతు ,విరాట్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్నాకలో పగిలిన మంచినీటి పైప్ లైన్

**నల్లకుంట, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** గోల్నాక వెజిటేబుల్ మార్కెట్‌లో పైప్ లైన్ పగిలిపోయి విలువైన మంచినీరు వృధాగా పోయింది. శుక్రవారం ఉదయం భాగ్యనగర్ కమాన్ వద్ద భూగర్భంలో ఉన్న మంచినీటి పైప్ లైన్ పగిలి పోయింది. దీంతో దాదాపు రెండు గంటల పాటు మంచినీరంతా రోడ్లపై ఏరులై ప్రవహించింది. వేసవికాలం విలువైన మంచినీరు వృధాగా మురికి కాలువల పాలు కావడం అందరినీ తీవ్రంగా బాధించింది. పైపులైన్ పగిలి విషయాన్ని స్థానిక వ్యాపారి నూనె ముంతల సత్తయ్య గౌడ్ జలమండలి మేనేజర్ రోహిత్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న జలమండలి సిబ్బంది అక్కడికి చేరుకుని పగిలిన పైప్ లైన్ కు మరమత్తులు చేసి మంచినీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు.



# పేదల అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**వలిగొండ, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కార్మికుల కోసం రైతుల కోసం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేదల అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించ లేకపోయారని మరొకవైపు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా కార్మికులుగా మార్చారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ లకు అప్పజెప్పి కార్మికులకు వారి సమస్యలపై పోరాడే హక్కును తొలగించారని విమర్శించారు. మరొకవైపు వామపక్షాల పోరాట ఫలితంగా 2006లో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో తొలగించి వ్యవసాయ కూలీలకు పని దొరక్కుండా చేసే ప్రయత్నం బిజెపి పాలనలో జరుగుతుందని అందుకే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని నిరంతరం కార్మికులు రైతులు కూలీల పక్షాన పోరాడుతూ పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉండే సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించడం ద్వారా పార్లమెంట్ వేదికగా కార్మికులు,రైతులు కూలీల పక్షాన పోరాటం నిర్వహిస్తాడని తెలిపారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఎంపీలుగా గెలిచిన ప్రజాప్రతినిధులు ఏమాత్రం ప్రజలకు అందుబాటులో లేరని వారి వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థిని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పులిగిల్ల సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి వడ్డమాని వెంకటయ్య వేముల అమరేందర్ బొడ్డు రాములు వేముల ముత్తయ్య,దొడ్డి యాదగిరి, వేముల నాగరాజు,వడ్డెమాని మధు మంద విజయ్, వేముల జ్యోతిబస్, బుగ్గ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహమూద్ అలీ ఇంటికి కేటీఆర్

**మలక్‌పేట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** అజాంపుర లోని మాజీ హెూం మంత్రి మహమ్మద్ మహముద్ అలీ ఇంటికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేరుకుని రంజాన్ పండుగకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహమూద్ ఇంట్లో భోజనం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ ను కలవడం సంతోషంగా ఉందని మహముద్ అలీ హర్షం వ్యక్తం చేశారు.

## నేల కూలిన భారీ వృక్షం

### తిలక్ నగర్ ప్రధాన రహదారిలో నిలిచిన ట్రాఫిక్ సహాయక చర్యలు చేపట్టిన డిఆర్ఎఫ్ బృందాలు



**నల్లకుంట, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లోని తిలక్ నగర్ మెయిన్ రోడ్డుపై కిషన్ రావు హాస్పిటల్ ఎదురుగా ఉన్న భారీ వృక్షం శుక్రవారం మధ్యాహ్నం ఒక్క సారిగా నేల కూలింది. ఆ సమయంలో చెట్టు కింద ఎవరు లేక పోవడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రధాన రహదారిపై భారీ వృక్షం నేల కూలడంతో తీగలు తెగి, తిలక్ నగర్– ఫీవర్ హాస్పిటల్ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న నల్లకుంట కార్పొరేటర్ అమృత, సోషల్ వర్కర్ శ్రీకాంత్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని జిహెచ్ఎంసి, డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం అందించారు. డిఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని రోడ్డుపై పడి ఉన్న చెట్టును, కొమ్మలను కట్ చేసి ట్రాఫిక్ రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సహాయక చర్యల్లో కార్పొరేటర్ అమృతతో పాటు, విద్యుత్ శాఖ గోల్నాక సెక్షన్ ఏఈ ప్రసాద్,అంబర్ పేట ట్రాఫిక్ ఎస్ఐ వీర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుకున్న జ్యోతి




**అంబర్‌పేట్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ బీజేపీ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు జ్యోతి సొంతగూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమె బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తిరిగి బిజెపిలో చేరిన జ్యోతికి సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకొని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, నాయకులు జి. ఆనంద్ గౌడ్, యశ్వంత్, రత్నప్రభ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా అన్వేష్ నాయక్



**దేవరుప్పుల, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ దేవరుప్పుల మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా మూడ అన్వేష్ నాయక్ ను మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అన్వేష్ నాయక్ మాట్లడుతూ తనపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డికి, మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్యకి అభినందనలు తెలిపారు.

## మంచినీటి వృధాను అరికట్టండి



**అంబర్ పేట్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని ప్రేమ్ నగర్ చర్చి వద్ద పైప్ లైన్ లీక్ అవుతూ మంచినీరు వృధాగా పోతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా వాల్ వద్ద పైప్ లైన్ లీక్ అవుతూ నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని వారు తెలిపారు. ఈ విషయమై తాము జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తే రెండు రోజుల క్రితం సిబ్బంది అక్కడికి వచ్చి నామ మాత్రంగా మరమ్మతులు చేసి వెళ్లారని వారు తెలిపారు. మరమ్మతులు చేసిన పైప్ లైన్ యధావిధిగా లీక్ అవుతూ విలువైన నీరంతా వృధాగా పోతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి మంచినీటి వృధాను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### తీగల గుట్టపల్లిలో...

# నీటి కోసం అల్లాడుతున్న జనం

**నాలుగేళ్లుగా సొంత ఖర్చులతో నీటిని అందిస్తున్న కార్పొరేటర్**



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** కరీంనగర్ నగరపాలక ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లికి నీటి కష్టాలు మొదలయ్యాయి. ఇక్కడి ప్రాంతంలో నీళ్ల కోసం జనం అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లో నీటి కష్టాలు అన్ని ఇన్ని కావు. ఐదేళ్లుగా ఇక్కడి ప్రాంత ప్రజలు నీటి అవసరాల కోసం అష్ట కష్టాలు పడుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడి ప్రాంతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాల పై కాలం కావస్తున్న మున్సిపల్ నీళ్లు అందించిన దాఖలాలు ఇక్కడ లేవు. ప్రధానంగా తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది. ప్రధానంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారడంతో కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవి కాలంలో ప్రజలకు మంచినీటినిఅందిస్తున్నారు. తీగల గుట్టపల్లి గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఉన్న పైపులైన ద్వారా, పలు బావిల ద్వారా నేటికీ ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విలీనమైన తీగలగుట్టపల్లిలో 30శాతం ఉన్న సరస్వతి నగర్ ప్రాంతంలో మున్సిపల్ పైప్ లైన్ పనులను పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. ఇక్కడి ప్రాంతంలో తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది. నగరవ్యాప్తంగాగతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని, నేడు ఒక గంట కూడా తాగునీటిని సక్రమంగా ఇవ్వలేని పరిస్థితికి నగరపాలక సంస్థ వచ్చింది. కరీంనగర్ పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీరును అందించడానికి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ ఈ విషయంలో ఫెయిల్యూర్ అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. తీగల గుట్టపల్లి కాకుండా కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలన్నింటిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతాలు కార్పొరేషన్ లో విలీనమై ఐదు సంవత్సరాలు గడిచిన నేటికీ మున్సిపల్ తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు, కార్పొరేటర్లు మొత్తుకున్న పెడచెవిన పెడుతున్నారు. నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేశారు.

### ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన...

# ఎస్ఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఏపీలో ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన నెల్లూరు ఎస్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయ దంకా మోగించారు. ఈ సందర్భంగా జోనలించార్జ్ శ్రీనివాస్ రెడ్డి, డీన్ రాంబాబు, కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించిన పత్తిపాటి హరి 464 సాధించిన లక్ష్మి, చరణ్ 464,జ్ఞాన సుశ్రిత 463,హారిక 463,కీర్తి 463,ద్వితీయ సంవత్సరంలో రమ్యశ్రీ 986 మార్కులు, సాయి ప్రతాప్ 984 మార్కులు, సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో అభినందించారు. అలాగే రానున్న రోజుల్లో ఇంకా ఉత్తమ ఫలితాలు సాధించే కోసం మంచి ప్రణాళికను

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### అవగాహన పోస్టర్ విడుదల చేసిన రామగుండం పోలీస్ కమిషనర్



**గోదావరిఖని, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపోందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని, దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**వలిగొండ, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీ పార్వతి సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం గణపతి పూజ, పుణ్య హవాచనం, పంచగవ్యము, గోపూజ, అఖండ దీపారాధన, దీక్షాధరణ మండపారాధన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలు శిక్ష

### రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్



**గోదావరిఖని, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు ఆల్కహాల్ పర్సెంటేజ్ ఎక్కువ వచ్చిన, 2వ సారి పట్టుబడిన జైలు శిక్ష తప్పదని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు శుక్రవారం రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాల గురించి వారికి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపు వారు మానవబాంబుతో సమానం అని మద్యం సేవించిన వారు సరియైన స్పృహలో ఉండక పోవడం వలన వారికి వాహనముపై అదుపు ఉండదు. కావున ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. మందుబాబులు చేసే డ్రైవింగ్ వలన వారే కాకుండా ఎటువంటి తప్పు చేయని మిగితా అమాయక ప్రయాణికులు లేదా పాదచారులు ప్రమాదంలో వికలాంగులుగా, లేదా మరణించడం జరుగుతున్నది. తద్వారా వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంటుంది. ఇంటి పెద్దదిక్కు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం లేదా వికలాంగులుగా మారితే ఆ కుటుంబం వీధిన పడుతుందని, కావున వాహనం నడిపే వారు చాలా బాధ్యతగా నడపవలసి ఉంటుందన్నారు. ఇంటి దగ్గర మన కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచుస్తూన్నారనే విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకొని తమ ప్రయాణాన్ని మొదలుపెట్టాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు లైసెన్సు రద్దుకు సిఫారసు చేస్తాన్నామని, వారు జరిమానాలతో పాటుగా జైలు శిక్ష కూడా అనుభవించాలిసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం గోదావరిఖని 2వ అడిషనల్ మేజిస్ట్రేట్ ముందు 24 మందిని డ్రంక్ అండ్ డ్రైవర్స్ ని హాజరుపరచగా ఒక్కొక్కరికి రెండు వేల చొప్పున మొత్తం రూ.48 వేలు జరిమానా విధించారు.

## కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి



**నారాయణపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ప్రకాష్ రెడ్డి శుక్రవారం విలేకర్ల సమావేశంఏర్పాటు చేశారు . సమావేశంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి సభా కార్యక్రమం ఉంటుందని ఉట్కూర్ మండల కేంద్రంలోని ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున సమావేశానికి తరలిరావాలని విగ్నేశ్వర్ రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విగ్నేశ్వర్ రెడ్డి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్

### గోదావరిఖని ఏసీపీ రమేష్



**గోదావరిఖని, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** డీజే ఓనర్లు ఏదైనా కార్యక్రమం కానీ ఫంక్షన్కు గాని డీజే పెట్టాలనుకుంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని గోదావరిఖని ఏసీపీ రమేష్ సూచించారు. శుక్రవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీజే ఓనర్లను, ఆపరేటర్లను పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ డీజే అనుమతి తీసుకున్నవారు రాత్రి 10 గంటలలోపు కార్యక్రమం ముగించాలని, డీజే నడుపు సమయంలో దాని యొక్క ఆపరేటర్లు అట్టి శబ్దాన్ని 60 నుండి 80 డిసిబుల్స్ మధ్యలో పెట్టుకోవాలని సూచించారు. డీజే ఓనర్లు గాని, ఆపరేటర్లు గాని వారి ఇష్టానుసారం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని డీజేలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి.రవీందర్, రామగుండం, మంథని సర్కిల్ల ఇన్స్పెక్టర్స్ అజయ్, వెంకట్, గోదావరిఖని డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## హస్తిన మహిళా మండలి ఉగాది పురస్కారాలు

### వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు సన్మానం



**బాలాపూర్, ఏప్రిల్ 12, (నిఘా న్యూస్):** స్త్రీ హస్తిన మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది ఉత్సవాల సందర్భంగా సమాజంలో వివిధ రంగాలలో సేవలందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న వారికి ఉగాది పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. గురువారం రాత్రి బిర్లా ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో అవార్డుల ప్రధానం కార్యక్రమం ఘనంగా జరిగింది. బాల సచ్చిదానందం, చిన్నారుల విభిన్న రకాల కళాశాల ప్రదర్శనలు అద్భుతంగా జరిగాయి. సాంస్కృతిక సరిగమలు, నృత్య నీరాజనం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ, పంచాంగ శ్రవణం, సిద్ధాంతి అనుగ్రహ ఆశీర్వాచన సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ గా నియమితులైన కాంగ్రెస్ నాయకురాలు కాల్వ సుజాతను ఘనంగా సత్కరించారు. పలువురు మహిళలకు ఆత్మీయ వైభవ సన్మానాలు జరిగాయి. అథితులైన ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ మైనంపల్లి రజిత, శ్రీహరి, మండలి చైర్మన్ ఎర్రం పూర్ణ శాంతి గుప్తా ఆహుతులను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ బిజమల్ల సీతారామ శర్మ, రత్నాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు రాజలింగుకు ఉగాది పురస్కారం



**ధర్మపురి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కేంద్రానికి చెందిన రాజలింగు దేవి ఉత్తమ గాయకునిగా ఉత్తమ సేవా అవార్డు 2024 ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళాబృందంచే వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు అవార్డు గ్రహీతగా దేవి రాజలింగం ఎంపిక చేశారు. ధర్మారం మండలానికి చెందిన దేవి రాజులింగు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచన సింగర్ గా నవరస గాయకులుగా పాటకు ప్రాణం పోస్తూ ఎన్నో కార్యక్రమాలకు సేవ చేసిన దేవి రాజలింగుకు తెలంగాణ జానపద కళాకారుల ధూమ్ ధామ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ గాయకులు అంతడుపుల నాగరాజు చేతుల మీదుగా అవార్డును అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్, ధర్మారం జానపదకళాకారులు ఇప్పలపల్లి సురేందర్, గుర్రం సత్యనారాయణ, వేణుగోపాలరావు, ఆవుల ఐలయ్య పలువురు అభినందించారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి



**ధర్మపురి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండల పరిధిలోని ప్రతి నెల రెండవ శనివారం మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్మారం,మల్లాపూర్ కొత్తూరు సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులు సహకరించగలరని ధర్మారం విద్యుత్ ఏఈ యం.డి ఖాసింఖాన్ తెలిపారు.

## రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### సెంటర్ ఇన్చార్జి సిసి అనిత



**ధర్మపురి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సెంటర్ ఇన్చార్జి సిసి ఏ.అనిత తెలిపారు. వివో అధ్యక్షురాలు కనుకం సునీత, వివో కార్యదర్శి సత్తారపు తార, వివోఏ గుండేటి నర్మద, మహిళా సంఘ సభ్యులు బద్దం వనజ, మల్యాల అనూష, కనకం లక్ష్మి,ఏదుల్ల లక్ష్మి, మాణిక్యాల శకుంతల, కుమ్మరి లక్ష్మి, సత్తారపు పద్మ,భూక్యా అంజమ్మ, హమాలీలు, రైతులు, పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి



**చింతూరు, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** చింతూరు మండలంలోని ఏజి కోడేరు పంచాయితీ పరిధిలో మల్లేతోట గ్రామంలోని గత నెల 28న పాఠశాల వెనుకలగల కాకవారి గుంపుకు చెందిన ఐదు కుటుంబాల ఇళ్లు అగ్ని ఆహుతి అయిన విషయం తెలిసిందే, సర్వస్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను మల్లెతోట ఆశ్రమ పాఠశాల సిబ్బంది పరామర్శించడం జరిగింది. బాధిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి బియ్యం, వంట సామాగ్రి, గరిటేలు, ప్లేట్లు, దుప్పట్లతో పాటు స్త్రీలకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం చంద్రయ్య, పాఠశాల సిబ్బంది పూరి బీమయ్య భూమిరెడ్డి ఆదినారాయణ కన్నారావు ప్రేమకుమారి భార్గవి, సీత సురేష్ వీర్రాజు రామదాసు శ్రీనివాసు సత్యనారాయణ, నాలుగవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ లో రంజాన్ వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** కరీంనగర్ లో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులందరూ ఈ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా కట్టా మానేరు డ్యాంలో జమాతే ఐలే హదీస్ ఆర్గనైజేషన్ కరీంనగర్ ఈద్గా అహ్మద్ లో ఈదుల్ ఫితర్ నమాజ్ చదివారు. పవిత్రంగా జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులందరూ కొత్త దుస్తులు ధరించి ఈద్గా మైదానంలోకి అధిక సంఖ్యలో హాజరయ్యారు. మత పెద్దలు రంజాన్ ఉపవాస వేడుకల ప్రాశస్త్యం గురించి ఉపదేశించారు. అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకుని రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు ముస్లింలు నీరు పేదలకు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖుత్బామొహమ్మద్, యూసుఫ్ మొహమ్మది మహమ్మద్, యూనుస్ నమాజ్ చదివించారు. అమీర్, కరీంనగర్ యూసుఫ్ జానీ షహరే, అమీర్ షేక్ జావీద్, మహమ్మద్ ఇస్మాయిల్, సల్ఫీ మజీద్ సదర్, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** గడిచిన 50 ఏళ్ల తరువాత మాడుగుల నియోజకవర్గంలో మరలా మహిళ శాసనసభ్యురాలుగా సేవలందించే అవకాశం వచ్చిందని, ప్రజల దీవెనలు ద్వారా 50 ఏళ్ళ చరిత్రను తిరగరాసే రోజు త్వరలోనే రానుందని, వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి తనను ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ కోరారు. వాలంటీర్ ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ఇంటింటికి ఎంతో మేలు చేస్తున్నారని, తన తండ్రి డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు వేసిన బాటలో తాను నడుస్తూ అందరికీ అండగా ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కరిస్తానని తండ్రి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ సేవలు గుర్తించి తనను ఆదరించాలని మాడుగుల కోటపై మరోసారి వైఎస్ఆర్సిపి జెండా వేసేలా కార్యకర్తలు కృషి చేయాలని మండలంలోని అర్జునగిరి, తురువోలు, చుక్కపల్లి, చెట్టుపల్లి, పెద గోవాడ గ్రామాల్లో నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో అనురాధ తెలిపారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజాబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారంలో కొనసాగడమే కిషన్ రెడ్డి ఎజెండా



- ఐదేళ్లలో ఎంపీగా కేంద్రమంత్రిగా ఒరగ బెట్టిందేమీ లేదు
- రాముడు అందరి మనసుల్లో ఉన్నాడు
- సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కు డిపాజిట్ కూడా దక్కదు
- కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్

**అంబర్ పేట్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** మతతత్వ సెక్యులర్ పార్టీలకు మధ్య జరుగుతున్న పోరాటమే ఈ లోక్ సభ ఎన్నికలని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి గడిచిన ఐదేండ్లలో నియోజకవర్గానికి చేసిందేమి లేదని ఆయన మండిపడ్డారు. శ్రీరాముడు బీజేపీకి పేటెంట్ ఇచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారని, రాముడంటే అందరి దేవుడని, అందరి మనసులో ఉన్నాడని దానం చెప్పారు. శు క్రవారం ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి అధ్యక్షతన అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దానం నాగేందర్,మాజీ ఎంపీ వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ అనుకోని కొన్ని పరిస్థితుల వల్ల తాను బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. అయినా తన మనసు అక్కడ శరీరం ఇక్కడ అన్నట్లు ఉండేదని, మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చిన తరువాత రెక్కలు వచ్చిన పక్షిలా మారానని చెప్పారు. ఎన్నిసార్లు కేసీఆర్, కేటీఆర్ కలవాలన్నా వీలుకాలేదని, ఇప్పుడు ఓడిపోయిన తరువాత కేటీఆర్ ప్రతి చిన్న కార్యకర్తకు ఫోన్ చేసి మాట్లాడుతున్నారని తెలిపారు. ఇదే పద్ధతి అప్పుడుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకుందని, సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కు డిపాజిట్ కూడా రాదన్నారు. అంబర్ పేట లో గత 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేకపోవడంతో సమస్యలు చెప్పుకోవ డానికి ఎవరూలేకుండా పోయారని, ప్రస్తుతం ఆ పరిస్థితి రానివ్వనని పేర్కొన్నారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రతి కార్యకర్త బాగోగులు చూసుకుంటానని నాగేందర్ వెల్లడించారు. బూత్ కమిటీలే రేపటి ఇందిరమ్మ కమిటీలుగా మారతాయని, వాటి ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు వెళ్తాయన్నారు. ప్రభుత్వానికి వారు వారధులుగా ఉంటారని చెప్పారు. ఐదేళ్లుగా ప్రజలకు అందుబాటులో లేని కిషన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా తిరిగి గల్లీ గల్లీ తిరుగుతున్నాడని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నిజమైన కార్యకర్తలకు న్యాయం జరిగేలా తాను చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రోజూ 50 మంది ఇంటికి వెళ్లి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించాలన్నార.ప్రధాని మోడీ చెప్పేవన్నీ అబద్ధాలని, ఆయన చెప్పినవి నెరవేర్చలేదని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, పి.నారాయణస్వామి, పి. జ్ఞానేశ్వర్ గౌడ్, గరిగంటి శ్రీదేవి, పులిజగన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శులు శంభుల శ్రీకాంత్ గౌడ్ లక్పతి యాదగిరి గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్, రవికుమార్, ఫరీద్, కోటం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో వైసిపి ఇంటింటి ప్రచారం

### ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమం
### ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



జీలుగుమిల్లి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజలక్ష్మి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కూడా జగన్మోహన్ రెడ్డి నాయకత్వం కోరుకుంటున్నారని ఆమె అన్నారు. బాలరాజు లాగే నాక్కూడా ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు, ప్రతి ఒక్కరికి కూడా అందుతున్నాయని ఆమె కొనియాడారు. రెండవసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆమె అన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటున్నామని ఆమె అన్నారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నామని ఆమె అన్నారు. పోలవరం నియోజకవర్గం ఏ సమస్య అయినా పరిష్కరిస్తానని ఆమె అన్నారు. రోడ్లు గాని డ్రైనేజీలు గాని మంచినీటి సమస్య గాని ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందుంటానని ఆమె అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి వచ్చినయా లేదా ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకుంటామని ఆమె అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాలు దిబ్బగూడెం అంకన్నగూడెం గోపాలపురం రాచన్నగూడెం తాటి రామన్నగూడెం ప్రచారం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మళ్లీ వసంతరావు ఎంపీటీసీలు ఎంపీపీలు సచివాలయ కన్వీనర్ వనమా రామకృష్ణ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ బీసీ సెల్ నాయకులు చిట్టి బొమ్మ శ్రీనివాస్ మండల కన్వీనర్ కుమ్మరి నాగేంద్ర ఉప సర్పంచ్ బొంతు రవితేజ సర్పంచులు వైయస్సార్ నాయకులు వీరంకి వెంకటేశ్వరావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అడ్లురిపై నిందలు వేస్తే ఊరుకోం

### భారీ మెజార్టీతో ఎంపీగా వంశీని గెలిపిస్తాం



**ధర్మపురి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ధర్మపురిలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలను ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ధర్మారం మండలంను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని నాయకులు ఆరోపించారు.వర్షాలు పడక పోవడంతోనే నీటి కొరత ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తాత,తండ్రి ధర్మారం మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ సమాజ సేవ దృక్పథంతో పోటీ చేస్తున్నారని ముక్తకంఠంతో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలం కలసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. లక్ష్మణ్ కుమార్ పై నిందలు వేస్తే తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 మండల అధ్యక్షులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రూప్లా నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాంపల్లి రాజేశం కరాటే వేణు, సోగాల తిరుపతి ఒడ్నాల శంకరయ్య,ఓరెం చిరంజీవి, ఈదుల శ్రీనివాస్,తుమ్మల తిరుపతి ఎండి అష్రఫ్,ఎండి రఫీ,దేవి లావణ్య,కంసాని ఎల్లయ్య బెక్కం జనార్ధన్, తిరుపతి పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయని వెల్లడించారు. అప్పట్లో నిర్మాణం చేసిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని వివరించారు. తాండూరు నియోజకవర్గానికి మూడు వేల 5వందల ఇండ్లు మంజూరు అయ్యాయని, అందులో బషీరాబాద్ మండలానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. త్వరలో జుంటుపల్లి సమీపంలో మెడికల్ కళాశాల నిర్మాణం చేయడం జరుగుతుందని, తద్వారా బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి ద్వారా నిరుపేద ప్రజలకు ఉన్నత స్థాయి వైద్య సేవలు అందుతాయని ప్రజలకు భరోసా కల్పించారు. బిజెపి ప్రభుత్వం మోసపూరిత ప్రభుత్వమని మండిపడ్డారు. బిజెపి పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని యువతకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విడతల వారీగా నెరవేర్చడం జరుగుతుందని వివరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు భారీ ఎత్తున ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్ మహారాజ్, మాజీ మండల అధ్యక్షులు శంకరప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేగా అవంతిని...

### ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలి
### మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖపట్నం, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** భీమిలి ఎమ్మెల్యేగా మళ్లీ అవంతి శ్రీనివాసరావే విజయం సాధిస్తారని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జోస్యం చెప్పారు. ఈ ఐదేళ్లలో భీమిలి ప్రాంతానికి రూ.కోట్లాది పనులు చేపట్టిన ముత్తంశెట్టినే జనం ఆదరిస్తున్నారని కొనియాడారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు ఆ ప్రాంతానికి ఐదేళ్లలో ఏం చేశారో చెప్పాలని, మళ్లీ ఏ ముఖం పెట్టుకుని భీమిలికి వచ్చారని ఆమె ప్రశ్నించారు. మధురవాడ స్టేడియం సమీపంలోని శుక్రవారం అవంతి కోసం మరో పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. కార్యక్రమానికి విచ్చేసిన మేయర్ మాట్లాడుతూ మాయమాటలు చెప్పే కూటమి అభ్యర్థుల్ని నమ్మొద్దన్నారు. సీఎం జగన్ చొరవతో విశాఖ ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో పాలనా రాజధాని కూడా కాబోతోందని, ఇవన్నీ తెలుసుకుని ప్రజలంతా ఎమ్మెల్యేగా అవంతిని, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని ఓటర్లను ఆమె ఈ సందర్భంగా అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుతో... ఉత్తరాంధ్ర ద్రోహులను తరిమి కొట్టాలి



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఓటు హక్కుతో ఉత్తరాంధ్ర ద్రోహులను తరిమి కొట్టాలని వైసిపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు తెలిపారు. 53వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వార్డు కార్యాలయాన్ని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావుతో పాటుగా కేకే రాజు శుక్రవారం ప్రారంభించారు. గడిచిన రెండేళ్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో విస్తృతంగా వెళ్ళామన్నారు.

## జన వాసాల్లోకి వణ్య ప్రాణులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** విశాఖలో జనావాసాల్లోకి వణ్యప్రాణులు ఎండ తీవ్రతకు వన్యప్రాణులు జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. విశాఖపట్నం ఇందిరా గాంధీ జూ పార్కు సమీపంలో కొండవాలు ప్రాంతాల్లో సిక జింకలు కనిపించాయి. వీటితో ప్రమాదం లేనప్పటికీ. అధికారులు ఈ మూగ జీవులకు రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## కామ్రేడ్ కుంజ బొజ్జి సేవలు మరువలేని



**చింతూరు, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి తృతీయ వర్ధంతి సందర్భంగా శ్యామల వెంకటరెడ్డి కార్యా లయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సేసం సురేష్ నాయకులు వెంకట్ మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ బొజ్జి ఏజెన్సీలో చేసిన సేవలు మరువలేని అన్నారు. సీలేరు జల విద్యుత్ కేంద్రంలో కాంటాక్ట్ ఉద్యో గులను రెగ్యులర్ చేయించే విషయంలో ఎంతో కృషిచేసి క్రమ బద్ధీకరణ చేయించారన్నారు. నిత్యం పార్టీ ఎదుగుదల కోసం నిరు పేదల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన అమరజీవి కుంజా బొజ్జి అని కొనియాడారు. నేటి తరానికి అతను ఒక నిదర్శనమని అతని ఆశయ సాధనలోనే అందరూ పిడికిళ్ల బిగించాలని సమస్యలపై పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం అతని చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, కారం సుబ్బారావు, పోడియం లక్ష్మణ్, బీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలతో వైసిపి సమావేశం

**పలమనేరు, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** పలమనేరు పట్టణ సమీపంలోని నూతన పారిశ్రామికవాడలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో సమావేశమైన మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో అమలు చేసిన సులభతరమైన సరళతరమైన పారి శ్రామిక విధానాలు అప్పట్లో ఏర్పాటు చేసిన పరిశ్రమలు, పారిశ్రా మికవేత్తలకు కల్పించిన సౌకర్యాలను గురించి ఆయన వివరించారు. ఇక పలమనేరు నియోజకవర్గంలోని గంగ్రాజుపల్లి ఆటో నగర్ ల ఏర్పాటు విషయమై క్షుణ్ణంగా వివరించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక పారిశ్రామిక వేత్తలను మరింత ప్రోత్సహించేలా విధానాలు రానున్నాయని కాబట్టి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్ నాయకులు రాజా అమర్నాథ్ రెడ్డి జగదీష్,శ్రీనివాసులు, సంతోష్,మా భాష, హేమంత్ నాయుడు, సుబ్బు లతో పాటు టిడిపి నాయకులు ఆర్. వి.బాలాజీ, ఆర్బిసి కుట్టి, గిరిబాబు నాగరాజు, ఖాజా లోకేష్ తదితరులున్నారు.





తిరుపతి జిల్లా వడమాల పేట మండలం కాయంపేట గ్రామానికి చెందిన లాస్య విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతుంది. గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం లో 470 కి 465 మార్కులు సాధించి కాలేజీ కి ఫస్ట్ రాగా ఈసారి సెకండ్ ఇంటర్ లో1000కి 986 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచిందని లాస్య తల్లిదండ్రులు తెలియజేశారు.

– తిరుపతి ఏప్రిల్ 12(నిఘా న్యూస్)

## అంకంపాలెం ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో సత్యానందరావు



**కోనసీమ/ఆత్రేయపురం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** జగన్ అయిదేళ్ల పాలనలో అభివృద్ధి కనుమరుగు అయ్యిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంకంపాలెంలో అభివృద్ధిలో ముందుంచు తానని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. బీసీ, ఎస్సీ వర్గాల వారిని అభివృద్ధి చేసే విధంగా ఉమ్మడి ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు



**చంద్రగిరి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్, లోకేష్,దినేష్ ,చంద్ర తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మిమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ కరువు కవల పిల్లలు

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు




**మధిర ఏప్రిల్ 12(నిఘా న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది అన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ రెండు లక్షలు చేస్తామని చెప్పి రుణమాఫీ ఊసే ఎత్తట్లేదని మండిపడ్డారు.పార్లమెంటు ఎన్నికల్లో మరో కొత్త నాటకంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు కాంగ్రెస్ పార్టీ కరువు ఆ రెండు కవుల పిల్లలున్నారు.తెలంగాణ వ్యాప్తంగా పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే ఎకరానికి 25 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.దేశం బిజెపి పాలనతోనే అభివృద్ధి చెందుతుందన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల కోరారు.ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసినా నాగభూ షణం,పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణకు నీటి కేటాయింపులు

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఏపీ, తెలంగాణకు 14 టీఎంసీల నీటిని కేటాయిస్తూ కెఆర్ఎంబి ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు 8.5 టీఎంసీలు, ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. మే నెలలో మరోసారి సమావేశం కానుంది. ప్రస్తుతం సాగర్ లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కెఆర్ఎంబి రానున్న భేటీలో చర్చించనుంది.




# సిపిఐలో చేరిన కొత్తగూడెం కౌన్సిలర్లు

**కొత్తగూడెం, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారకోసం అనునిత్యం శ్రమించడమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, కమ్యూనిస్టు పార్టీ తరుపున గెలిచిన ప్రజాప్రతినిధుల ప్రధాన ఎజెండాగా ఉంటుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్‌లో శుక్రవారం జరిగిన కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్‌బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. కార్మికులు కర్షకులు, శ్రమైక జీవులకోసం ఆవిర్భ వించింది సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రజలను, ప్రజలకోసం పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎల్లవేలలా కంటికి రెప్పేలా కాపాడుకుంటా మని, ఉద్యమాల ద్వారా మొద్దు నిద్రపోతున్న పాలకులను తట్టిలేపు తామన్నారు. రాబోయే పార్లమెంట్లు ఎన్నికల్లో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన భాద్యత కమ్యూనిస్టులపై ఉందని, తెలంగాణలోనూ కార్పోరేట్‌కు ఊడిగంచేస్తూ ప్రజలమద్య కుల, ప్రాతీయ చిచ్చుపెడుతున్న బిజెపిని దేశం పొలిమేరలవరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ సమావెశం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు, ఫోర్ ఇంక్లైన్ జిపి తాజా మాజీ సర్పంచి, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి కూనంనేని సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. సిపిఐలో చేరిన వారిలో కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, నేరెల్ల సమైక్య, మాజీ సర్పంచ్ కాళీవిశ్వనాద్, పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బొతు బాబూరావు, బొక్క శ్రీనివాస్, కర్రై వాసు, రామంచి శ్రీనివాస్, మి, కుమార్, మద్దిపాక సుధాకర్, భూక్య లాలు, ఎండి.సుబాని తదితరులు ఉన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జున్‌రావు, జి.వీరస్వామి మునిగడప ర్లు భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, నూనావత్ గోవిందు జర్పుల ఉపేందర్ ధనలక్ష్మి, కిరణ్స్ మూడు గణేష్ తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



### ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని పాత రైస్ మిల్ ఆవరణలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గ్రామం నుంచి సైతం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ మహారాజ్, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వీరే శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాణిక్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రతి గ్రామం నుంచి వందల సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలహీన పడుతున్నట్లు తెలుస్తుంది.

# హరీష్ రావును కలిసిన రాఘవేందర్ గౌడ్




**తూప్రాన్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మాజీ మంత్రి హరీష్ రావును కలిసేందుకు భారీ ఎత్తున జన సమీకరణ చేశారు. పార్టీ బలోపేతం కోసం భారీ ఎత్తున కార్యకర్తలతో హరీష్ రావు వద్దకు వెళ్ళినారు. జరగబోయే ఎంపీ ఎన్నికల్లో వాటిని బలోపేతం చేయడానికి మంత్రి సలహాలను తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గజ్వేల్ ముఖ్య నాయకుడొకరు నేనే అంటూ ప్రగల్బాలు పలికి పార్టీని విచ్చిన్నం చేసే విధంగా ప్రణాళికలు రూపొందించు కున్నారని నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో టిఆర్ఎస్ లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ బాట పడుతుంటే ఆ నాయకులు ఏం చేస్తున్నట్టు, గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉండి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన రాఘవేందర్ గౌడ్ ను అవిశ్వాస తీర్మానం పెట్టి తీసివేయడం జరిగింది. కానీ నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లోకి వలస పోతుంటే బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఏం చేస్తున్నట్టు. దీనికి కారణం ఎవరని మున్సిపల్ చైర్మన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి నాయకుడు బిఆర్ఎస్ పార్టీని వీడుతుంటే గజ్వేల్ నియోజకవర్గంలోని ఆ ముఖ్య నాయకవర్గం ఏడ ఉన్నట్టు, ఏం చేస్తున్నట్టు, ఏం వెలగబెడుతున్నట్టు అని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బాబుల్ రెడ్డి, నాయకుడు వెంకట గౌడ్, సత్య లింగం, బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు, భారీ ఎత్తున మంత్రి వద్దకు తరలి వెళ్లారు.

# రాజేంద్రనగర్‌లో నఖిలీ నోట్ల కట్టలు

### రిజర్వ్ బ్యాంకుకు బదులు చిల్డ్రన్స్ బ్యాంక్ అని ముద్ర
### 6.62 లక్షల ఫేక్ కరెన్సీ విక్రయించేందుకు యత్నం







**రాజేంద్రనగర్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా 500 నఖిలీ నోట్లు పట్టివేత.విశ్వసనీయత సమాచారం మేరకు, మైలార్దేవపల్లి మహేఫిల్ హుటల్ లో 6.62 లక్షల ఫేక్ కరెన్సీని విక్రయించేందుకు యత్నిస్తున్న ఇద్దరిని మైలార్దేవపల్లి పోలీసులు,శంషాబాద్,ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మెహఫిల్ రెస్టారెంట్ లో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి పేర్లు గంగరాజు అభినందన్ అని తెలిపారు.వారు చిత్తూరు జిల్లాకు చెందిన పుంగనూరు వాసులని గుర్తించారు. 500 రూపాయల నోట్ల కట్టలలో పైనా కింద అసలు నోట్లు పెట్టి మధ్యలో నఖిలీ నోట్లు పెట్టి మోసం చేస్తుంటారు.వారి వద్దనుండి 6.62 లక్షల విలువ చేసే 500 రూపాయల 10 కట్టలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో గంగరాజు ప్రధాన నిందితుడు. గంగరాజు స్టాక్ బ్రోకరేజ్ బిజినెస్ చేస్తూ పెద్ద ఎత్తున డబ్బు పోగొట్టు కున్నాడు. అందుకే సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో రెండు నెలల క్రితం మహారాష్ట్రకు చెందిన సచిన్ పవార్, సురేష్ పవార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన నఖిలీ కరెన్సీ వీడియోను చూసి వారిని సంప్రదించాడు. వీడియో కాల్స్ కూడా చేశాడు. వారు నఖిలీ 500 రూపాయల నోట్లను 1:5 నిష్పత్తిలో సరఫరా చేస్తారు. కొద్ది రోజుల క్రితం నిందితులు గంగరాజు, అభినందన్ మహారాష్ట్రలోని నందుర్బార్ లోని ఛద్వేల్‌కు వెళ్లి సచిన్ పవార్, సురేష్ పవార్లను కలుసుకుని మార్కెట్లో పరీక్షించడానికి నమూనాగా 10నకిలీ నోట్లను కొనుగోలు చేసి సికింద్రాబాద్ కు చేరుకుని ఫేస్బుక్ ద్వారా పరిచయమైన లక్కీ అనే వ్యక్తికి ఐదు నోట్లు ఇచ్చి మార్కెట్లో మార్పిడి చేయించారు. దీంతో సులభంగానే మారుతున్నాయని గ్రహించారు. గంగరాజు 3.5 లక్షలు పోగు చేసుకుని ఇద్దరూ బెంగుళూరు, సూరత్, నందుర్ బార్ మీదుగా మహారాష్ట్రలోని ఛద్వేల్ అనే పట్టణానికి చేరుకుని సచిన్ పవార్, సురేష్ పవార్ ను కలిశారు. వీరు పెద్ద ఎత్తున నకిలీ నోట్లు ముద్రించి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఏజెంట్లను పెట్టుకుని వారి ద్వారా నకిలీ నోట్ల వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం.

వారి నుంచి 17 లక్షల నకిలీ నోట్లను తీసుకుని 3.5 లక్షలు (1:5 నిష్పత్తి) చెల్లించాడు.గంగరాజు పోలీసుల చెకింగ్స్ ఎక్కువగా ఉన్నాయనే భయంతో అక్కడే కొన్ని నకిలీ నోట్లు పారవేసి, బెంగుళూరుకు వెళ్లి తమిళనాడు లోని తిరువూరు కు చెందిన రవి అనే వ్యాపారికి నకిలీ నోట్లు ఇవ్వడానికి ప్రయత్నించారు. కానీ ఒప్పందం కుదరలేదు. అక్కడనుండి హైదరాబాద్ చేరుకుని సికింద్రాబాద్ లోని ఓ లాడ్జిలో బస చేశారు. మల్కాజిగిరి లోని సాయిరాం థియేటర్ సమీపంలో తమకు తెలిసిన నరేష్ అనే వ్యక్తి సహాయంతో ద్విచక్ర వాహనం అద్దెకు తీసుకున్నారు. గ్లామర్ బైక్ పై నకిలీ నోట్లను విక్రయించేందుకు మైలార్దేవ్పల్లి పీఎస్ పరిధిలోని మెహఫిల్ రెస్టారెంట్ కు చేరుకున్నారు. అత్యంత విశ్వాసనీయ సమాచారం తెలుకుని అక్కడే మాటువేసి ఎస్ఓటీ టీం, మైలార్దేవ్పల్లి పోలీసు బృందం వారిని పట్టుకున్నారు. 6.65 విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుంగనూరు (చిత్తూరు) చెందిన వారిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నానక్ రామ్ గూడలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని.

– ఉప్పల్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):

## ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించండి

### ఉద్యమ నాయకుడు జాహంగీర్ ను గెలిపించండి



**మోత్కూరు, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** స్వార్థ, అవకాశవాద బూర్జు పెట్టుబడి దారులను ఓడించి, సీపీఎం అభ్యర్థి జాహంగీర్ ను గెలిపించాలని మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మోత్కూరు మండలం ముశిపట్లలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం పాటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నియోజకవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందారు కానీ, వారి స్వార్థ ప్రయోజనాలకు రాజకీయాలను అడ్డు పెట్టుకుంటున్నారు తప్ప, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. డబ్బులతో గెలవాలనే వారి ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, గత ముప్పై సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజలు ఎదుర్కొంటున్న రైతు, కార్మికుల,సాగునీటి సమస్యలు,రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు లాంటి అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని, కలుషితమైన మూసీ నీరు ప్రక్షాళన కోసం నెల రోజులు సీపీఎం పార్టీ అధ్వర్యంలో పాదయాత్ర చేసిన చరిత్ర కామ్రేడ్ ఎండీ జాహంగీర్ కి ఉందని అన్నారు. నియోజకవర్గంపై పూర్తి అవగాహన కలిగిన ప్రజా నాయకునిగా సీపీఎం పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని, ప్రజలు ఆదరించి ఆశీర్వదించి, సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పైళ్ల రామ్ రెడ్డి,సభిత,పాటి శ్రీనివాస రెడ్డి, సరిత, దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో 18న జగన్ సిద్ధం సభ

**రావులపాలెం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఈ నెల 18 వ తేదీ గురువారం మధ్యాహ్నం రావులపాలెంలో జరగబోయే సిద్ధం భారీ బహిరంగ సభకు హాజరు కానున్నారని ఉమ్మడి గోదావరి జిల్లాల వైసిపి రీజినల్ కోఆర్డినేటర్లు పిల్లి సుభాష్ చంద్రబోస్, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మంత్రి పినిపే విశ్వరూప్ రావుల పాలెంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. 15వ తేదీన రాజమండ్రి చేరుకోనున్న జగన్, 16న రాజమండ్రిలో రోడ్ షో నిర్వహించి, 17న శ్రీరామనవమి సందర్భంగా సెలవు తీసుకుని, 18న రావులపాలెంలో జరగబోయే సిద్ధం భారీ బహిరంగ సభకు హాజరు కానున్నారు. ఈ సభకు సుమారు రెండు లక్షల మంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు హాజరు అవుతారని అంచనాల నేపథ్యంలో సభను విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కుడుపూడి సూర్యనారాయణ, తోట త్రిమూర్తులు, పొన్నాడ వెంకట సతీష్, చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్యప్రకాష్, విప్పర్తి వేణుగోపాల్, రాపాక వరప్రసాద్, చింతా అనురాధ తదితరులు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వదించిన డా.కోట

**మధిర, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మధిర మండలం సిరిపురం గ్రామంలో కంభంపాటి సునందరావు కుమారుడు అగ్రికల్చర్ ఏఈ ఏగురుమూర్తి, నిఖిత ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, నంద్రు విజయరావు, కనకపూడి శ్రీను, కనకపూడి సులోమాన్, వెల్లంకి సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మద్యంమత్తులో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

**సంగారెడ్డి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

## నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

**మహబూబాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్ (26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

## ఛాతీనొప్పితో ఆస్పత్రిలో చేరిన నటుడు సాయజీ షిండే



**ముంబై,ఏప్రిల్12(నిఘా న్యూస్):** ప్రముఖ నటుడు సాయాజీ షిండే ఆస్పత్రిలో చేరారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మహారాష్ట్రలోని సతారాలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. పలు పరీక్షల అనంతరం గుండెలో కొన్ని బ్లాక్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో యాంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు. సాయాజీ షిండే గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నారు. రొటీన్ చెకప్‌లో భాగంగా మమ్మల్ని సంప్రదించారు. ఈసీజీలో స్వల్ప మార్పులు గుర్తించాం. దీంతో యాంజియోగ్రఫీ చేయించమని సూచించాం. గుండెలో కుడివైపు 99 శాతం బ్లాక్స్ గుర్తించాం. తీవ్రత దృష్ట్యా వెంటనే యాంజియోప్లాస్టీ చేశాం. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. త్వరలోనే డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తాం అని తాజాగా వైద్యులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన సాయాజీ షిండే నటుడిగా తెలుగువారికి సుపరిచితులు. జేడీ చక్రవర్తి నటించిన 'సూరి'తో తెలుగు తెరకు పరిచయమై.. 'ఠాగూర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. టాలీవుడ్‌లో తెరకెక్కిన చాలా చిత్రాల్లో ప్రతి నాయకుడు, సహాయనటుడి పాత్రలు పోషించారు. 'గుడుంబా శంకర్', 'సూపర్', 'అతడు', 'రాఖీ', 'పోకిరి', 'దుబాయ్ శీను', 'నేనింతే', 'కింగ్', 'అదుర్స్' వంటి చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

# తిరుపతిని దోచుకున్న తండ్రి కొడుకులు





### కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు ఎన్ని వేషాలు వేసినా గెలవరు

### తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన ను గెలిపిస్తే తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. తిరుపతి ప్రజలను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన అభినయ్ రెడ్డిలు జలగల్లా పట్టిపీడించారని ఆయన ఆరోపించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం 42, 43 డివిజన్లలో సాయంత్రం 35, 44 డివిజన్లలో ఆరణి శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ సి మునికృష్ణం ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. తిరుపతిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చిన తండ్రి కొడుకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. అభివృద్ధి పేరిట తండ్రీ కొడుకులు దోచుకున్న సొమ్మునంత కక్కించి బాధితులకు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థినైన తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి పార్లమెంటుకు బిజెపి అభ్యర్థి వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, కోడూరు బాలసుబ్రమణ్యం. మందలపు మోహన్ రావు, ఎడిపై ప్రణీత్ టిడిపి క్లస్టర్ ఇన్ చార్జిలు పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్, సురా సుధాకర్ రెడ్డి, పుష్పవతి యాదవ్ ఎడిపై అలాగే యూనిట్ ఇన్ చార్జిలు మహేష్ యాదవ్, ఎస్ వి ఎం శ్రీధర్, శంకర్, జగన్నాథం, సీనియర్ మహిళ నాయకులు సింధూజ రేవతి, జయంతి, వాణి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిణి, బిజేపీ నుంచి సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

- ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు
- చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి
- 14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం



హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ' తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, వీరీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇంకుడు గుంతలపై దృష్టి సారించండి

### వేసవి వస్తేనే గుర్తుకు రావడం దుర్మార్గం?



**బాగ్‌లింగంపల్లి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అధికారుల ఉదాసీనత కారణంగా ఇంకుడుగుంటల నిర్మాణం అటకెక్కుతూనే ఉందని, దాని ఫలితమే వేసవిలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పక్క రాష్ట్రం బెంగుళూరులో నీటి కటకటతో పాటు రాష్ట్రంలో నీటికరువు కోరలు చాస్తున్న నేపథ్యం లో మున్సిపల్ శాఖ ఇప్పుడు భవనాల్లో ఇంకుడు గుంటల సమాచారం సేకరించే పనికి శ్రీకారం చుట్టడం అధికారుల ఉదాసీనతను చూపుతుందన్నారు. చట్టాలున్నా అధికారులు పట్టించుకోపోవడం వల్లే ఇవాళ ఈ నీటి ఎద్దడి పరిస్థితి తలెత్తిందని కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసారు. మరోపక్క భవన నిర్మాణదారులు కూడా ఇంకుడుగుంటలు నిర్మాణం చెయ్యాలన్న విచక్షణ మారుస్తున్నారన్నారు. తక్షణమే ఇంకుడు గుంటలు నిర్మాణం చేయని వారిపై నోటీసులతో సరిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ చర్యలు మరొకరు తప్పుచేయకుండా చేస్తుందన్నారు. అన్నిటికంటే భవనాలకు అనుమతి ఇచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

### ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత

### బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్12(నిఘా న్యూస్):** అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్దాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

## బెంగళూరు రామేశ్వరం కేఫ్ కేసులో పురోగతి

### పేలుడు నిందితులు ఇద్దరూ అరెస్ట్

### టోపీ ఆధారంగా పట్టుకున్న ఎన్ఐఎ

**బెంగళూరు,ఏప్రిల్12(నిఘా న్యూస్):** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇద్దరు ప్రధాన నిందితులను తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి తీసుకుంది. బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను అరెస్టు చేసింది. పేలుడు జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నవారు అస్సాం, పశ్చిమ్ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిందితులిద్దరినీ ఓ క్యాప్ పట్టించింది. దానిని కొనడానికి వెళ్లినప్పుడు సీసీటీవీలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు తరచూ సిమ్ కార్డులు మార్చుతూ అండర్‌గ్రౌండ్‌కు వెళ్లేదుకు యత్నించినప్పటికీ.. ఎన్ఐఏ రాడార్ నుంచి వారు తప్పించుకోలేకపోయారు. పేలుడుకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న నిందితుడు మల్నాడు ప్రాంత వాసి అని ఇప్పటికే దర్యాప్తు సంస్థ గుర్తించింది. గతంలో శివనసముద్రం, గుండ్లుపేట, తమిళనాడులోని కృష్ణగిరి అటవీ విభాగంలో కొందరు యువకులకు ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇచ్చాడని పేర్కొంది. మార్చిలో బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్ఐఏకు అప్పగించింది. నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. అతడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను విచారించారు. బాంబర్ కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లినట్లు సీసీ కెమెరా చిత్రాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని వందల కొద్దీ సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. టోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో టోపీ ఆధారంగా పోలీసులు వేట మొదలుపెట్టడంతో.. వారు కొనుగోలు చేస్తున్నప్పటి దృశ్యాలు దర్యాప్తు బృందం చేతికి చిక్కాయి. దీంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

## భద్రాచలంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు

### ఆన్‌లైన్‌లో రూమ్స్ బుకింగ్ షురూ

**భద్రాచలం,ఏప్రిల్12(నిఘా న్యూస్):** ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే రాములోరి బ్రహ్మోత్సవాలు మళ్లీ మొదలయ్యాయి. భద్రాచలంలోని రాములోరి ఆలయంలో శ్రీరామనవమి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ప్రారంభమయ్యాయి. ఇవి ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్‌లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 17న శ్రీరామనవమివేడుక జరగనుంది. ఈనేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఈ వేడుకల కోసం తరలిరానున్నాయి. ఇప్పటికే భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఆలయ పరిసరాలలో తాగు నీరు సహా భక్తుల కోసం గదులనుకూడా సిద్ధం చేశారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామ నవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్‌లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు.

# రాజ్యాంగ రక్షణ కోసమే వీసీకే పార్టీ పోటీ

### చిత్తూరు లోక్ సభ తోపాటు

### ఏడు అసెంబ్లీ స్థానాలకూ పోటీ

### వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివప్రసాద్



**చిత్తూరు, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** భారత దేశంలో మెజారిటీ ప్రజల తలరాతలు మార్చిన భారత రాజ్యాంగాన్ని రక్షించడం కోసమే, విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) ఎన్నికల్లో పోటీ చేస్తున్నదని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.టి.యం. శివప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం పలమనేరులోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ నందు వీసీకే పార్టీ చిత్తూరు లోక్ సభ నియోజకవర్గ స్థాయి ముఖ్య ప్రతినిధుల సమావేశం జరిగింది. వీసీకే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉలగానాధన్ గణపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా చిత్తూరు లోక్ సభ నియోజకవర్గ ఇంచార్జి తోపాటు కుప్పం, పలమనేరు, పూతలపట్టు, చంద్రగిరి, చిత్తూరు, జి.డి. నెల్లూరు, నగిరి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలతో అయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజకీయ పార్టీల బలాబలాలు, వాటి ప్రచార కార్యక్రమాలు, సామాజిక సమీకరణలపై ఆరా తీశారు. అనంతరం ముఖ్య ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్లు రద్దు చెయ్యాలంటున్నారు. సతీసహగమనం ఈదేశ ధర్మమని లోక్ సభ సాక్షిగా బీజేపీ ఎంపీ ప్రకటించారు. సిఎఎ, ఎన్నార్సీ, ఎన్.పి.ఆర్ వంటి చట్టాలతో ముస్లింల తోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు పౌరసత్వం లేకుండా చేసేందుకు అమిత్ షా కుట్రలు చేస్తున్నారు. బీజేపీకి నాలుగు వందల మంది ఎంపీలను ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తాం అంటూ సాక్షాత్తు ప్రధాన మంత్రే మాట్లాడుతున్నాడు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది. ఇక 2029 లో ఓట్లేసే అవకాశం ఉండదు. ఇవే మనకు చివరి ఎన్నికలౌతాయి. అంటూ బీజేపీపై నిప్పులు చెరిగారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బీజేపీతో టీడీపీ – జనసేన ప్రత్యక్షంగా, వైసీపీ పరోక్షంగా కలిసి పనిచేయడం నమ్మక ద్రోహమని ఈపార్టీలకు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, దేశ, రాష్ట్ర ప్రయోజనాలకోసం వీసీకే పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. చిత్తూరు లోక్ సభ స్థానం తోపాటు ఇందులోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వీసీకే పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని, అభ్యర్థుల జాబితా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్ పరిశీలనలో ఉందని, రెండ్రోజుల్లో అభ్యర్థుల్ని ప్రకటిస్తామని చెప్పారు. వీసీకే పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ శ్రేణులు అవిశ్రాంతంగా పని చెయ్యాలని శివప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వీసీకే పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉలగనాధన్ గణపతి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం. ప్రభు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, చిత్తూరు జిల్లా బాస్ అధ్యక్షుడు వి. దొరస్వామి, వీసీకే పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణలతోపాటు జిల్లా నాయకులు గోవిందప్ప, వినోద్ కుమార్, సంతోష్ కుమార్, దేవన్, కుమార్, అనిల్, గోపి, రామచంద్రయ్య, బాలు, గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూరి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బిఆర్ఎస్ ను...

# కలిపి నడిపిస్తున్న మజ్లిస్

- కాంగ్రెస్ ఎంఐఎం బిఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం
- రాష్ట్రంలోని 17 సీట్లను 10 కాంగ్రెస్, 01 ఎంఐఎం, 06 బీఆర్ఎస్ పంచుకున్నారు
- ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా బిజెపికి 12 సీట్లు ఖాయం
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డా. ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణలో బిజెపిని నిలువరించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డా. ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్రంలోని 17 సీట్లను 10 కాంగ్రెస్, 01 ఎంఐఎం, 06 బీఆర్ఎస్ పంచుకున్నట్లుగా స్పష్టంగా కనపడుతోందన్నారు. అందుకే ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచారంలో పట్టీ పట్టనట్లుగా, ముట్టీ ముటనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పార్టీలు ఎన్ని నాటకాలాడినా బిజెపి గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఇవాళ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంఐఎం, బీఆర్ఎస్ ల చీకటి ఒప్పందాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన, లిక్కర్ కేసులో కవిత అరెస్టు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి వెలుగులోకి రావడం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అనేక మంది పెద్దల హస్తం ఉందని వార్తలు బయటకు వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు సంభవించాయి.

మరోవైపు దేశంలో బిజెపి గెలుపును ఆపలేరని, బిజెపికి సొంతంగా 370 వరకు సీట్లు వస్తాయని పలు సర్వేలు వెల్లడించాయి. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 11 నుంచి 12 స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడవుతోంది. ప్రజల నుంచి స్పందన వస్తోంది. పార్లమెంటు ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటిస్తే ఆ అభ్యర్థి పార్టీ నుంచి విరమించుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మారారు. మరోచోట బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో కూడా దిగలేదు. ఇంకోచోట అభ్యర్థిని ప్రకటించినా కనీసం ప్రజలను కలవడం లేదు. ఇంకా అధికారికంగా 2 సీట్లు ప్రకటించాల్సి ఉంది. కాని, నడుస్తున్న చరిత్ర



కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నడిపిస్తున్నట్లుగా కనిపిస్తోంది. లిక్కర్ కేసులో కవిత అరెస్టు కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధాన్ని మరింతగా పెంచిపోషిస్తోంది. దీనికి అనుసంధాన కర్తగా ఎంఐఎం వ్యవహరిస్తోంది. ఆ రెండు పార్టీలను ఎంఐఎం కలిపి నడిపిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నడిపిస్తున్నాయి.

మరోవైపు బీఆర్ఎస్‌కు చెందిన శాసనసభ్యులు. పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల సీట్లను డిస్ క్వాలిఫై చేయాలని స్పీకర్ ను కలుస్తామంటే టైం ఇవ్వడం లేదని మాట్లాడడం నవ్వులాటలా ఉంది. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలి శాసనసభ, రెండో శాసనసభలను లోతుగా పరిశీలిస్తే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్ పార్టీలో విలీనమైంది. తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్‌లో విలీనమైంది. అప్పుడు కూడా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను డిస్ క్వాలిఫై చేయాలని మూకుమ్మడిగా లేఖలు సమర్పించి నోటీసులు ఇచ్చారు.

## లక్నోపై ఢిల్లీ ఘన విజయం




**లక్నో, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఐపీఎల్ 17వ సీజన్లో భాగంగా లక్నోతో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 168 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో ఛేదించింది. డిసి బ్యాటర్లలో మెక్ ర్క్ 55, పంత్ 41, పృథ్వీ షా 32 రన్స్తో రాణించారు. ఈ సీజన్లో ఢిల్లీకి ఇది రెండో విజయం కాగా లక్నోకు రెండో ఓటమి.

## పవన్ కు లక్ష మెజారిటీ : హైపర్ ఆది



**పిఠాపురం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** పిఠాపురంలో పవన్ కల్యాణ్ కు లక్ష కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా పవన్ కల్యాణ్ తమ ఓటు అంటున్నారని చెప్పారు. పవన్ కల్యాణ్ సొంత డబ్బుతో అభివృద్ధి చేయగల సమర్థుడని అన్నారు. హైదరాబాద్ను సందర్శించేందుకు విదేశాల నుంచి ఎలాగైతే వస్తున్నారో పవన్ కల్యాణ్ గెలిస్తే పిఠాపురాన్ని చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో ప్రజలు అలాగే వస్తారు.

## బీచ్ లో గల్లంతైన... యువకుడి మృతదేహం లభ్యం



**విశాఖపట్నం, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** స్నేహితులతో సరదాగా గడిపేందుకు ఋషికొండ బీచ్ కి వచ్చిన యువకుడు గల్లంతయ్యాడు. కంచరపాలెం ఊర్వశి జంక్షన్ కు చెందిన తేజ గురువారం ఇంటర్ స్నేహితులు జి సృజన్ కలిసి హర్ష, వంశీ,సాయి వెంకట్,ప్రణీత్ లతో కలిసి బీచ్ కి వచ్చాడు రాత్రి 7 గంటల సమయంలో ఈ ఆరుగురు ఋషికొండ బీచ్ కాస్త దూరంగా వెళ్లి స్నానాలకు దిగారు. ఈ క్రమంలో పెద్ద కెరటం ఒక్కసారిగా రావడంతో తేజ సముద్రంలోకి కొట్టుకు పోయాడు శుక్రవారం యువకుడి మృతదేహం లబించింది. అమరావతి బిట్స్ కాలేజ్ విద్యార్థి తేజ ఇంజనీరింగ్ విద్యార్థిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెట్రోల్ బంక్ లో... రీడింగ్ ఎక్కువ పెట్రోల్ తక్కువ



**దేవరుప్పుల, ఎప్రిల్ 13 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ రాక ముందే అమౌంట్ రీడింగ్ చూపిస్తుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఓ కస్టమర్‌కు అనుమానం వచ్చి చెక్ చేయగా ముందు రీడింగ్ వచ్చి కొద్ది సేపు తర్వాత పెట్రోల్ వచ్చింది. ఇలా బంక్ యాజమాన్యం ప్రజలను మోసం చేస్తున్నారని, సంబంధిత అధికారులు పట్టించుకోని సమస్యను వెంటనే పరిష్కరించాలని పలువురు కోరారు.

## రేపు అయ్యప్ప జన్మదినం : మహా పడిపూజ



**బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదినం(విషు) సందర్భంగా బాగ్ అంబర్ పేట్ అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 14 వ తేదీ సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రాఘవ గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమం, అనంతరం భక్తులకు అల్పాహారం కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నిమిషాల్లోనే టికెట్లు ఖతం

### బ్లాక్ మార్కెట్ కు తరలించారని ఆరోపణలు



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఐపీఎల్ లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్ లో ఈ నెల 25న బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్, మే 2న రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్లకు ఉప్పల్ వేదిక కానుంది. పేటీఎం ఇన్సైడర్ ద్వారా శుక్రవారం ఉదయం 11 గంటలకు టికెట్ల అమ్మకం ప్రారంభించగా నిమిషాల్లోనే 35 వేల మందికిపైగా లాగిన్ అయ్యారు. ఎంత ట్రై చేసినా టికెట్లు దొరకడం లేదని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టికెట్లన్నీ బ్లాక్ మార్కెట్ కు తరలించారని ఆరోపిస్తూ పోస్టులు పెడుతున్నారు.

## కల్లాలు లేక రోడ్లపై కల్లోలం

### మృత్యు మార్గాలుగా దాన్యం కుప్పలు రాత్రి వేళల్లో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



**గంభీరావుపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఆరుగాలం పండించిన పంటకు తగిన ఫలితం దక్కేందుకు అన్నదాతలు అహర్నిశలు కృషి చేస్తారు. యాసంగి సీజన్ కు సంబంధించి పంట ఇప్పుడిప్పుడే చేతికి వస్తుంది. ఇప్పటికే కొందరు కోతలు ప్రారంభించారు. కల్లాలు లేక రోడ్లపై రైతులు దాన్యం కుప్పలు ఆరబోస్తుండడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. సర్వీస్ రోడ్లపై వరి ధాన్యం కుప్పలు ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నాయి. రైతులు ఇష్టానుసారం సర్వీస్ రోడ్లపై దాన్యం కుప్పలు రోజుల తరబడి ఆరబోస్తుండడంతో ప్రమాదాలకు మరింత ఊతమిస్తుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు రహదారులలో అడుగడుగునా ధాన్యం ఆరబెడుతున్నారు. గత సీజన్లో మండల కేంద్రానికి చెందిన ఓవ్యక్తి గంభీరావుపేట- పొన్నాల పల్లె గ్రామాల మధ్యలో వరి ధాన్యం ఆరబోయడంతో ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లి చాలా రోజుల తర్వాత ప్రాణాలతో బయట పడ్డాడు. ఇది ఉదాహరణ మాత్రమే ఇలా చాలా ప్రమాదాలు ఏదో ఓ గ్రామంలో నిత్యం ప్రమాదం చోటు చేసుకుంటూనే ఉంది. ధాన్యం కుప్పలు వారాల తరబడి రోడ్డుపై ఉంచి నల్లటి కవర్లను కప్పి, దాణ్యం కుప్పల పక్కన రోడ్డుపై రాళ్ళను ఉంచటం ప్రమాదాలకు తావిస్తోంది. రాత్రి వేళల్లో తెల్లవారు జామున దాన్యం కుప్పలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

## ఫోన్ టాపింగ్ కేసులో... కేసీఆర్ కు జైలు ఖాయం

### కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**సంగారెడ్డి, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం సాదించనున్నారని రాష్ట అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం పటాన్ చేరు గణేష్ గడ్డ గణేష్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెండా ఊపిఎన్నికల ప్రచార రాథలను ప్రారంబించారు. ఈ సంధర్బంగా అమే మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా లో రెండు పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొవడం ఖాయమని అన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఓరగ బెట్టింది ఏమి లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే అరు గ్యారంటీలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వమని పేర్కొన్నారు. వడ్లకు మద్దతు ధర కల్పిస్తుందని తెలిపారు. బిఅర్ఎస్ ఉనికిని కాపాడుకొనే పనిలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థ రహిత విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల కుంభకోణాలు జరిగాయని అన్నారు. పోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. లిక్కర్ స్కాం లో కవిత జైల్లో ఊచలు లెక్క పెడుతుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ప్రజల్లో కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి బిఅర్ఎస్ నాయకులు ఓర్వ లేక విమర్శలు చేస్తున్నారనీ అన్నారు. బిజెపి రాష్ట్రానికి ఓరగ బెట్టింది ఏమి లేదని తెలిపారు. మాత రాజకీయాలు అడ్డం పెట్టుకొని గెలువాలని చూస్తోందని తెలిపారు. అనంతరం దేవాలయ కమిటి శాలువా కప్పి పార్టీ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాచరణతో ప్రశాంత జీవనం

- ఇహమున అభ్యుదయం పరమున మోక్షాన్ని ప్రసాదించనున్న ధరం
- టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డా. వేంకటరెడ్డి



**కర్నూలు/పెద్ద కడుబూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ధర్మాచరణములో ప్రతి కష్టము సుఖంగా మారుతుందని, ప్రతి బాధ ఆనంద ప్రదంగా మారుతుందని, ఇహమున అభ్యుదయమును, పరమున మోక్షమును ప్రసాదించేది ధర్మమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పెద్ద కడుబూరు లోని శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ధార్మిక సభా కార్యక్రమంలో వారు ధర్మం విశిష్టత గురించి వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై బ్రహ్మచారి జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి,మాజి ఎంపిపి శశిరేఖ, నరవా రంగారెడ్డి, సుశీలమ్మ, నరవ విరూపాక్షి రెడ్డి, సువర్ణమ్మ, మద్దిలేటి, మురళీ రెడ్డి, శ్రీలత, యం.సురేశ్ కుమార్ రెడ్డి,అక్కిమి రాఘవరెడ్డి , వీరమ్మ, ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, వి.హెచ్.పి.రాజారెడ్డి, ఆర్.అరుణ, భీమలింగారెడ్డి, సోమిరెడ్డి, జి.రంగారెడ్డి, బి, జగన్నాథ్ రెడ్డి, శ్రీవారి సేవకులు పద్మారెడ్డి, సరస్వతమ్మ, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, టి. రామచంద్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### రైస్ మిల్ యజమానిపై..

# నాన్ బెయిలబుల్ కేసు

### ప్రభుత్వం నిర్ణయించిన మేర సిఎంఆర్ బియ్యంను అంద చేయని యజమాని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు ప్రభుత్వం నిర్ణయించిన మేర సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అంద చేయని ఓ రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో గల సాయికృష్ణ రైస్ మిల్ ను ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా అదనపు ( రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన 1.8 కోట్ల విలువగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై జిల్లా కలెక్టర్ రైస్ మిల్ యజమానిపై ధన్వాడ పోలీస్ స్టేషన్ లో సివిల్ సప్లై డిఎం దేవదాస్ తో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ చేసి నాన్ బైలబుల్ కేసు నమోదు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎంఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ పంపిణీ చేయనందుకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com